## దళిత బంధు రాబందుల పాలు

- ప్రజాప్రతినిధుల కమీషన్‌ల కోసమే ఉపయోగపడుతుంది
- అర్హత కలిగిన వారికి మాత్రమే ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



2


keratam.in
www.digital.keratam.in
కెరటం
సోమవారం, 21 నవంబర్ 2022
పేజీలు 08







# వెట్టిచాకిరి నుండి విముక్తికోసం

# పంచాయతీ కార్మికులు పోరాడాలి

- కనీస వేతనంరూ.25వేల, పనిభద్రత కోసం సమిష్టి ఉద్యమాలు చేపట్టాలి
- కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వంపై తిరగబడాలి
- కరోనా వారియర్స్గా కొనియాడిన పాలకులే కన్నీళ్ళకు కారణమవుతున్నారు
- శ్రమ జీవులకు ఏఐటీయుసి జెండానే బరోసా
- ఏఐటీయుసి రాష్ట్ర నేత యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా
- ఉల్లాసంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ద్వితీయ మహాసభ

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

కనీస వేతనాలకు నోచుకోకుండా వెట్టిచాకిరికి గురౌతున్న గ్రామ పంచాయతీ కార్మికులు పోరాటబాట పట్టాలని ఏఐటీయుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.యూసుఫ్ పిలుపునిచ్చారు. ఏఐటీయుసి భద్రాది జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఏఐటీయుసి అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ద్వితీయ మహాసభ ఆదివారం అధ్యక్షతన జరిగింది. తొలుత ఏఐటీయుసి జెండాను యూనియన్ జాతీయ ఫెడరేషన్ నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రాన్ని సాధించుకుంటే తమ బ్రతుకులు మారతాయని ప్రాణాలకు తెగించి పోరాడిన తెలంగాణ కార్మికవర్గం ఆశలు అడియాశలయ్యాయన్నారు. రెయింబవళ్ళు వెట్టిచారికి చేస్తున్న ఒక్కో కార్మికుడికి వచ్చే వేతనం రూ.8వేలకు మించడం లేదని, ఒక్కో పంచాయతీలో ఒక్కో రకంగా వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. వేలాపాలా లేని విధులు, అతితక్కువ వేతనాలు, పనిభద్రత లేని దుస్థితిలో పంచాయతీ కార్మికులు విధులు నిర్వహించాల్సిన దుర్భర పరిస్థితిలో రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. కార్మికులకు జనశ్రీ భీమా యోజన పథకం, ఇఎస్ఐ, పిఎఫ్ చట్టాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు



బుట్టదాఖలయ్యాయని, జీవిత భీమా, ఎస్ కెడేపథకం అమలు చేస్తామని, మృతిచెందిన కార్మికులకు రూ.2లక్షలు భీమా ద్వారా అందిస్తామని ఇచ్చన హామీలు ఏండ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్ పాసుపుస్తకం, గుర్తింపు కార్డు అందించి పనిభద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని, పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పంచాయతీలతో సంబందం లేకుండా నేరుగా ప్రభుత్వమే వేతనాలు జమచేయాలని, మున్సిపల్, కార్పోరేషన్ కార్మికులతో సమానంగా అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె.సాబీర్ పాషా మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రణాలకు తెగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడిన గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్మికులను కరోనా వారియర్స్గా కొనియాడి తెప్పతగలేసిన చందంలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, యాజమాన్య అనుకూల నిర్ణయాలతో కార్మికవర్గం రోడ్డుపాలయ్యే పరిస్థితులను అదిగించేందుకు పోరాట బాట పట్టాలని పిలుపునిచ్చారు. శ్రమ జీవులకు ఏఐటీయుసి జెండానే భరోసా అని, 103 ఏండ్ల సుధీర్ఘ పోరాటంలో కార్మికవర్గానికి అనేక హక్కులు సాధించిపెట్టిన ఘనత ఏఐటీయుసిదేనని, సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకునేందుకు ఏఐటీయుసి బాటలో నడవాలని కోరారు. మహాసభలో జిడబ్ల్యు యూనియన్, ఏఐటీయుసి నాయకులు నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మందా వెంకటేశ్వర్లు, కల్లూరి జయచంద్ర, పిట్టల మల్లయ్య, ఎండి.యూసుఫ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.





# దళిత బంధు రాబందుల పాలు

- ప్రజాప్రతినిధుల కమీషన్‌ల కోసమే ఉపయోగపడుతుంది
- అర్హత కలిగిన వారికి మాత్రమే ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

దళిత బంధు పేరుతో కొంతమంది దళారులు ఆధార్,రేషన్,పాన్ కార్డు రెండు లక్షలు అడ్వాన్స్ గా వసూలు చేస్తూ ఈ దందాలో ఎమ్మెల్యే తనయుడు కీలకపాత్ర పోషిస్తున్నాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి దళిత బంధు సెలెక్షన్ కమిటీని నియమించాలని,దళిత బంధు దరఖాస్తులు ఎక్కడ స్వీకరిస్తారో ప్రకటించాలని,లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని పేర్కొన్నారు. గతంలో ఈ పథకం ప్రకారం లబ్ది పొందిన వారు తూతూ మంత్రంగా తాత్కాలికంగా ఏర్పాటు చేశారని అటువంటి వారిని గుర్తించి అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు..జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్,నాగుల రవికుమార్,ధనుంజయ్,తుమ్మ వంశీ,చెన్న జగన్ తదితరులు పాల్గొన్నారు.









## ఆర్యవైశ్యుల వనసమారాధనలో పాల్గొన్న మెచ్చా

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

అశ్వారావుపేట మండల కేంద్రంలో గల గుర్రాలచెరువు రోడ్డు లో మారుతి నగర్ కలని వద్ద ఏర్పాటు చేసిన ఆర్య వైశ్యుల కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కొణిజర్ల ఉమా మహేశ్వరరావు, కలకోటి లక్ష్మి నారాయణ, సిమకుర్తి వెంకటేశ్వర రావు, సంక ప్రసాద్, సుమకర్, తోకల హరీష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, మోహన్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు సంపూర్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

### డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణకై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి క్లీన్ పాల్వంచగా ఏర్పాటు చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు తూర్పు బజారులో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలిసి కొత్వాల పర్యటించారు.ఆ ప్రాంతంలో ఏర్పడిన అపరిశుభ్రతను యుద్ధ ప్రాతిపాదికన తొలగించారు. కాల్వలో పేరుకుపోయిన బురదను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. నీటి సరఫరా, విద్యుత్ సరఫరాపై కమిషనర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాల్వల్లో బురద పేరుకుపోవడం వలన దోమలు చేరి, ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. మున్సిపల్ అధికారులు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించా లన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది గడ్డం రమణయ్య, త్రిదేవ్, ప్రవీణ్, ప్రసాద్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ఉద్యమాలే సీపీఐకి బలం

- పేదలకు సంక్షేమ పథకాలు దక్కేవరకు పోరాడాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దక్కేవరకు పేదవర్గాలను చైతన్యం చేసి పోరాటాలవైపు నడిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు సూచించారు. శేషగిరిభవన్లో ఆదివారం జరిగిన సిపిఐ కొత్తగూడెం పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకులే సిపిఐకి బలమని వారు ఎదుర్కొంటున్నసమస్యలపై స్పందిస్తూ ఉద్యమాలు నిర్మించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని కోరారు. సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అర్హులైన పేదలకు అందే పరిస్థితి లేకుండా పోయిందని, ఎన్నికల సమయంలో అనేక హామీలు గుప్పించి గద్దెనెక్కుతున్న భూర్జువా పార్టీలు ఆ తర్వాత హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ఇప్పటికి పేదలకు ఉండేందుకు ఇల్లు, చేసుకునేందుకు పని దొరకని పరిస్థితులు నెలకొన్నాయని ఇలాంటి వారిని సమీకరించి ఎర్ర జెండాను అందించాలని కోరారు. కేంద్రంలోని మోడీ పాలనలో పేదవాడు మరింత పేదవాడుగా, కుబేరులు మరింత కుబేరులుగా మారుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను అదాని, అంబానీ వంటి బడాబాబులకు కట్టబెట్టే చర్యలను అడ్డుకోవాల్సిన భాద్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె. రత్నకుమారి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు బోయిన విజయ్కుమార్, భూక్య శ్రీనివాస్, పి.సత్యనారాయణచారి, నేరెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

**కొత్తగూడెం నియోజకరవ్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు**

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక ఆడమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో పాల్వంచ పట్టణ, మండలం మున్నూరు కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమా మాట్లాడుతూ కాపు సోదరులు, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందాలన్నారు. తాను ఎల్లప్పుడూ కుల నాయకులకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి,వన సమారాధన నిర్వాహకులు కాంపెల్లి కనకేష్, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్,నూకల రంగారావు, బేతంశెట్టి విజయ్, ఎన్.పి నాయుడు, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల వీరభద్ర రావు, పూసల విశ్వనాథం, మల్లెష్ నాయుడు, మద్దుల వీర మోహన్ రావు,ముత్యాల ప్రవీణ్,చిన్న పండు,శ్రీకాంత్, రవి, అప్పారావు,ఆకుల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్య సాధనకు పాటుపడాలి

- విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి
- వారోత్సవాలను సజావుగా నిర్వహించడం అభినందనీయం
- జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య



**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

లక్ష్యం వైపు గురి పెడితే విజయాలు వాటంతటికవే దరికి చేరతాయని, విద్యార్థులు ఇప్పటినుండే పోటీ తత్వాన్ని అలవర్చు కుంటే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన పలు రకాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పోటీల్లో గెలుపు ఓటములు సహజమని, నెగ్గిన వారు తమ ప్రతిభకు మరింత పదును పెట్టుకోవాలని. ప్రతి ఓటమి విజయానికి తొలిమెట్టు లాంటిదని, బహుమతులు రానివారు నిరుత్సాహ పడకుండా మరింతగా కృషి చేయాలని సూచించారు. విశిష్ట అతిథి డిఎస్పి వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న వాటిల్లో నుంచి చక్కటి ప్రతిభ కనబరిచినట్లు నిర్వాహకులు తెలిపారని అన్నారు. ఈ అనుభవాలు భవిష్యత్తుకు ఉపయోగ పడేలా మలుచు కోవాలని సూచించారు. ఆత్మీయ అతిథి సింగరేణి మేనేజర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ చిన్ననాటి నుండే పోటీ తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవడం గర్వకారణమని. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ చక్కటి చదువులతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవాలు స్ఫూర్తిదాయకమని, ఈ సంప్రదాయాన్ని విద్యార్థుల మేధస్సులు పెంపొందించేందుకు రాబోయే రోజుల్లో కూడా కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా పలు అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ. మంజువాణి, గ్రంథపాలకురాళ్లు వరలక్ష్మి దేవి, జి మణిమృదుల, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్, శాఖ గ్రంథ పాలకులు మధుబాబు, వంశీ, జానీ, వాణి, నాగమణి, రుక్మిణి, శైలజ తో పాటు గ్రంథాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠకులు పాల్గొన్నారు.





## దివ్యాంగ క్రీడలను ప్రోత్సహించండి

**టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, విజేపసీ చైర్మన్ సతీష్ గుండపునేని**

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం బస్టాండ్ సమీపాన గల తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) కార్యాలయంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, విజేఎసి సతీష్ గుండపునేని ఆదివారం మాట్లాడుతూ డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని ఈ నెల 21,22 వ తేదీల్లో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించే జిల్లా స్థాయి దివ్యాంగ క్రీడా పోటీలను దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటి చెప్పాలన్నారు. ఈ క్రీడోత్సవాలలో అంధ, బదిర, శారీరక మరియు మానసిక దివ్యాంగులకు ట్రై సైకిల్ రేస్, రన్నింగ్, షాట్ పుట్, చెస్, జావలిన్ త్రో, క్యారం లలో జూనియర్ (10 సం. నుండి 16 సం. వరకు) మరియు సీనియర్ (17 సం. నుండి ఆ పై) కేటగిరీలలో రన్నింగ్, షాట్ పుట్ మరియు జావలిన్ త్రో లలో మొదటి స్థానంలో నిలిచిన అంధ, బధిర మరియు శారీరక దివ్యాంగుల అభ్యర్థులను హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుదురు. కనుక ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగ క్రీడలను ప్రోత్సహిస్తే వారి ప్రతిభ దేశానికే గర్వకారంగా నిలుస్తుందని గతంలో అనేకసార్లు దివ్యాంగ క్రీడాకారులు చాటి చెప్పారని ఇప్పటికైనా ప్రభుత్వం వారి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కేంద్రంలో దివ్యాంగ క్రీడల కోసం ప్రత్యేక క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తే మట్టిలో ఉన్న దివ్యాంగ మాణిక్యాలు మరింత ప్రతిభ కనపరుస్తారని అన్నారు.




# ఒక్కసారి కాదు వంద సార్లు మొక్కుతా

- కేసీఆర్ నాకు పితృ సామానులు
- ఆయన పాద పద్మాలు తాకడం నా అదృష్టంగా భావిస్తా
- తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల సంచలన వ్యాఖ్యలు
- కొత్తగూడెం వనమహోత్సవ వేడుకలో పాల్గొన్న డీహెచ్ గడల

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రగతి భవన్ లో 8 జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభ కార్యక్రమంలో డీహెచ్ గడల శ్రీనివాస రావు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పాదాభివందనం చేసిన విషయం విదితమే. మారుమూల ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు



మెడికల్ కాలేజీ మంజూరు చేసి ప్రారంభించిన శుభ సందర్భంలోనే కొత్తగూడెం జిల్లా బిడ్డగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ తాను పాదాభివందనం చేసానని గడల ఇప్పటికే ప్రకటించారు. ఐతే కొందరు కావాలని పనిగట్టుకుని ఈ విషయం పై రాద్ధాంతం చేయడం పట్ల కొత్తగూడెం పట్టణంలో ఆదివారం జరిగిన మున్నూరు కాపు వన భోజనాల వేడుక సాక్షిగా గడల స్పందించారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన జాతిపితగా బంగారు తెలంగాణ సాధన దిశగా సాగుతున్న పరిపాలనాదక్షుడిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు పితృ సమానులుగా భావిస్తానని తెలిపారు. కెసిఆర్‌తో ఫోటో దిగడం ఆయన పాద పద్మాలను తాకడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తా అనే విషయాన్ని కోవిడ్ సమయంలోనే అనేక మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో వెల్లడించిన విషయాన్ని గడల గుర్తు చేశారు. గిరిజన ప్రాంతం నుండి మెడిసిన్ చదివేందుకు హైద్రాబాద్ వచ్చిన సందర్భంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు నేటి తరానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువతకు రాకుండా చేసిన సీఎం కేసీఆర్‌కి మరోమారు వందనాలు తెలుపుకుంటు న్నానని ఈ సందర్భంగా డీహెచ్ గడల శ్రీనివాస రావు ప్రకటించారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ కి మాత్రమే దక్కిందని గడల గుర్తుచేశారు. ఆరోగ్య తెలంగాణ సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చెస్తున్న యజ్ఞంలో భాగస్వా మ్యులుగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని గడల తెలిపారు.

# మొక్కు చెల్లించుకున్న కొల్లు కుటుంబం

**సత్యనారాయణ స్వామి పీఠం బహుకరణ**

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

కార్తీకమాసం క్రిష్ణ ఏకాదశి రోజున కొల్లు వారి కుటుంబం మొక్కులు చెల్లించుకుంది. లక్ష్మీదేవిపల్లి మండలంలో ముర్రేడు వాగు బ్రిడ్జి దగ్గర ఉన్న సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోడానికి అందరికీ అందుబాటులో ఉండేవిధంగా సత్యనారాయణ స్వామి పీఠాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొల్లు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటే, కొంగు బంగారం అయి కోరుకున్న కోర్కెలు తీర్చే సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీకమాసం క్రిష్ణ ఏకాదశి రోజున తాము ప్రజలు అందరికీ ఉపయోగపడే విధంగా ఈ పీఠం ఇవ్వడం



ఆనందంగా ఉందని తెలిపారు. ఎవరైనా సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవాలి అని అంటే పూజారిని అడిగి తీసుకోవచ్చునని అన్నారు. పూజారి ఘంటసాల విష్ణు శరణ్ పూజలు చేసి వారిని ఆశీర్వదిస్తూ "కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి పీఠం గుడికి అంకితం ఇవ్వడం మంచి విశేషమని, వారిని వారి కుటుంబాన్ని ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరిన కోర్కెలు తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు కొండలరావు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు, కొల్లు సంపత్, కొల్లు పావని, కియాన్ష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సేవాసమితి అధ్వర్యంలో అన్ని ఏరియాలలోని సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్ధం ఆయుర్వేద వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఒఫ్ ఆయుర్వేద", హైదరాబాద్ వారి సౌజన్యంతో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని రేపు మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు నిర్వహించబడునని జిఎం పర్సనల్ ఐఆర్‌పిఎం ఏ. ఆనందరావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన డా. విశ్వనాధ మహర్షి చే ఈ ఉచిత ఆయుర్వేదిక్ మెడికల్ క్యాంప్ ప్రతి నెల 22వ తేదీన నిర్వహించబడునని కూడా తెలియజేసారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ విశ్వనాధ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మరియు దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు. కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంభ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిభిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా జిఎం పర్సనల్ ఐఆర్‌పిఎం ఏ. ఆనందరావు కోరారు.



# బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి జిల్లా కమిటీల సమీక్ష సమావేశం

**శామ్,నవంబర్20(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు బిఎస్పి పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల సమీక్ష సమావేశం బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మడకం ప్రసాద్ దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఎన్ని ఏర్పడ్డాయని సమీక్ష చేశారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో బిఎస్పి నాయకులు కనీసం 20 మంది తయారవుతారని చెప్పారు. ఈ నెలలోపు అన్ని గ్రామ కమిటీలు ఏర్పడతాయి అన్నారు. రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం కచ్చితంగా వస్తుంది అని భద్రాద్రి జిల్లాలోని అన్ని స్థానాలలో నీలి జెండా ఎగురుతుందని చెప్పారు. ఈ సందర్భంగా బాధావత్ ప్రతాప్ మాట్లాడుతూ బహుజన రాజ్యంలో ప్రజలందరూ సంతోషంగా, ఉన్నత ప్రమాణాలతో జీవితం సాగిస్తారు అని ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య పోతుందని, కర్షకులు సంతోషంతో ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఐదు నియోజకవర్గ అధ్యక్షులు మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాగవతపు సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జున్ను రవి, కోశాధికారి గాడిద దామోదర్, కార్యదర్శి లేతాకుల కాంతారావు, ఈసీ మెంబర్స్ కొప్పుల గోపీనాథ్, ఈల్లందుల శేశవతారం, రాయల శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్స్ పలక ఆదిలక్ష్మి, బండి రమణి,పొడుతూరి రమాదేవి,పల్లం శశికళ, నాయకులు గోల్లమందల పెంటయ్య,బొమ్మర్ల రాంబాబు, అజ్మీర వెంకన్న, చిప్పలపల్లి శ్రీనివాసరావు,ఇరుప రవి, సోడా వీరస్వామి, కిరణ్, జయంత్ పాల్గొన్నారు.

